క్లుప్తంగా

కల్వర్టు నిర్మించాలి

మల్హర్: మండలంలోని కొండంపేట గ్రామ పంచాయతీ పరిధిలోని కుంభంపల్లి మాటుపై కల్వర్టు నిర్మించాలని గ్రామస్తులు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నారు. శనివారం వారు మట్లాడుతూ.. కుంభంపల్లి గ్రామంలో 40 కుటుంబాలకుపైగా జీవనం సాగిస్తున్నారని తెలిపారు. మనిషి అకరి మజీలీకి సరైన రహదారి లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శ్మశాన వాటిక గ్రామానికి 10 కిలోమీటర్ల దూరంలో ఉందని, గ్రామంలో ఎవరైన చనిపోతే వారిని శ్మశాన వాటికకి తీసుకవెళ్లాడానికి తలకు మించిన భారంగా మరుతోందన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి కల్వర్టు నిర్మించాలని డిమాండ్ చేస్తున్నారు.

వాహనాల తనిఖీ



వాజేడు: మండలంలో పోలీసులు శనివారం విస్తృత స్థాయిలో వాహనాల తనిఖీలను నిర్వహించారు. వాజేడు ఎస్సై వెంకటేశ్వరరావు మండల పరిధిలోని చీకుపల్లి గ్రామం వద్ద, పేరూరు ఎస్సై రమేష్ అయ్యవారిపేట గ్రామ సమీపంలో వాహనాల తనిఖీ నిర్వహించారు. ప్రతీ వాహనాన్ని సోదాలు చేయడంతో పాటు ప్రయాణికుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.

ఇసుక క్వారీల్లో పని కల్పించాలి



వాజేడు: మండలంలో నిర్వహిస్తున్న ఇసుక క్వారీల్లో తమకు పనులను కల్పించాలని కోరుతూ శనివారం మండల పరిధిలోని భీమవరం గ్రామస్తులు పనులను అడ్డుకున్నారు. మండల పరిధిలోని అయ్యవారిపేట, ధర్మవరం ఇసుక క్వారీల్లో మిషనరీలతో పనులను చేస్తున్నారని అలా కాకుండా తమకు పనులను చూపించాలని కోరారు.

అడవి దగ్ధం



మహదేవపూర్: మండలంలోని సూరారం, అంబట్‌పల్లి మధ్యలో 50 హెక్టర్‌లో నీలగిరి తోట అటవీ శాఖ ఏర్పాటు చేశారు. ఈ తోటలో శనివారం రాత్రి అగ్ని ప్రమాదం కారణంగా విలువైన సంపద అగ్నికి ఆహుతి అయ్యింది. అధికారులు, సిబ్బంది ఉన్న ఎవరూ కూడా కన్నెత్తి చూడకపోవడంతో అటవీ సంపద దగ్ధమైందని మండల ప్రజలు వాపోతున్నారు. అగ్ని మాపక కేంద్రం ఏర్పాటు చేయలని కోరుతున్నారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

కాటారం: కాటారం మండంలో శనివారం వేరు వేరుగా జరిగిన రెండు రోడ్డు ప్రమాదాల్లో ముగ్గురు గాయపడ్డారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని మేడిపల్లి అటవీ సమీపంలో జాతీయ రహదారిపై కారు రోడ్డు పక్కకు దూసుకెళ్లిన సంఘటనలో మండలంలోని ప్రతాపగిరికి చెందిన కార్తీక్ అనే యువకుడు తీవ్రగాయాలపాలయ్యాడు. అపస్మారక స్థితిలో ఉన్న కార్తీక్‌ను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. కారు నుజ్జునుజ్జు అయింది. అలాగే మండలంలోని ధన్వాడ సమీపంలో గంగారం నుంచి కాటారం వైపుగా వస్తున్న ద్విచక్ర వాహనం డివైడర్‌ను ఢీ కొట్టింది. ఈ సంఘటనలో గట్లకుంటకు చెందిన రాజు, సరిత గాయాలపాలయ్యారు. రాజు కాలు విరిగినట్లు సమాచారం. చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.

అక్క మరణాన్ని తట్టుకోలేక తమ్ముడి మృతి



కొమురమ్మ(ఫైల్)



చేరాలు(ఫైల్)

చిట్యాల: అక్క మరణం తట్టుకోలేక గుండెపోటుతో తమ్ముడు మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలోని వెంకట్రావుపల్లి (సీ) గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన ముష్క కొమురమ్మ(65) అనే వృద్ధురాలు అనారోగ్యంతో శుక్రవారం రాత్రి మృతి చెందింది. విషయం తెలుసుకున్న మొగుళ్లపల్లి మండలం వేములపల్లి గ్రామానికి చెందిన బాషబోయిన చేరాలు(56) అక్క మృతదేహంపై పడి బోరున ఏడ్చాడు. తన అక్క మరణం తట్టుకోలేక గుండెపోటుకు గురై కుప్పకూలి మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. కాగా అక్క, తమ్ముడు మృతి చెందడంపై రెండు గ్రామాలలో విషాద చాయాలు అలుముకున్నాయి.

బీజేపీ గెలుపే లక్ష్యంగా పని చేయాలి



ఎస్ఎస్ తాడ్వాయి: బీజేపీ ఆవిర్భావ వేడుకల్లో నాయకులు



ఏటూరునాగారంలో..



ములుగు రూరల్: మాట్లాడుతున్న భాస్కర్‌రెడ్డి

ములుగు రూరల్: వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చింతలపూడి భాస్కర్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు శనివారం బీజేపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని 141వ పోలింగ్ స్టేషన్ పరిధిలో జెండా ఆవిష్కరించారు. మహబూబాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి సీతరాంనాయక్‌ను గెలిపించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో నాయకులు ఇమ్మడి రాకేష్, గట్ల శ్రీనివాస్‌రెడ్డి, చిన్న కొండారెడ్డి, దొంతి రాకేష్‌రెడ్డి, కవిరాజ్, ప్రశాంత్, శ్రీనాథ్‌రెడ్డి, రవిందర్, నరేష్ పాల్గొన్నారు.

ఎస్ఎస్‌తాడ్వాయి: పార్లమెంట్ ఎన్నికల్లో కాషాయం జెండా ఎగురవేయాలని ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి నగరపు రమేష్ అన్నారు. శనివారం బీజేపీ అవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం మండలంలోని మేడారంలో మండల అధ్యక్షుడు మల్లెల రాంబాబు అధ్యక్షతన మేడారం బూత్ అధ్యక్షుడు మాదారి శ్రీకాంత్ ఆధ్వర్యంలో పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్లమెంట్ ఎన్నికల్లో సత్తా చాటి మళ్లీ కేంద్రంలో నరేంద్రమోదీ నాయకత్వంలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి తళ్లపల్లి లక్ష్మణ్, జిల్లా నాయకుడు భర్తపురం నరేష్, మండల ఉపాధ్యక్షుడు సిద్దబోయిన పాపారావు, ఆలం శ్రీను, బీజేవైఎం జిల్లా కార్యదర్శి అలకుంట చిన్న, మండల బీజేవైఎం అధ్యక్షుడు కిరణ్, నాయకులు పోరిక వెంకట్రాం, సిద్దబోయిన సురేందర్, చెంగల సుభాష్, భూక్యా శ్రీనివాస్, కోర్నబెల్లి సేనాపతి, నరేష్, వెంకటేశ్వర్లు, చెంగల సాంబరాజు, వర్దెల్లి వెంకన్న, కుమార్, సదానందం పాల్గొన్నారు.

ఏటూరునాగారం: బీజేపీ దేశంలో ఎన్నో మార్పులు తెచ్చిందని ఆ పార్టీ మండల అధ్యక్షుడు గాడిచర్ల రాజశేఖర్ అన్నారు. శనివారం మండల కేందంలోని పార్టీ కార్యాలయం వద్ద పార్టీ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా జెండాను మండల పార్టీ అధ్యక్షుడు రాజశేఖర్ ఎగురవేశారు. అనంతరం టీఫిన్ బైట్ కార్యక్రమం నిరన్వహించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ జిల్లా అధ్యక్షుడు ఎండీ పాషా. ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు గండేపల్లి సత్యం, మండల ప్రధాన కార్యదర్శి ప్రణయ్, హరిబాబు, కిసాన్ మోర్చా అధ్యక్షుడు ఎలుక పెల్లి శ్రీను, మండల ఉపాధ్యక్షుడు యానాల చంద్రారెడ్డి. నరాల రవి, మండల మహిళా అధ్యక్షురాలు పలక గంగ, రజిని పాల్గొన్నారు.

మండల సభకు అధికారుల డుమ్మా



మాట్లాడుతున్న ఎంపీడీఓ రాజు

వెంకటాపురం(ఎం): ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రతి మూడు నెలలకోకసారి మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించే మండల సభకు అధికారులు డుమ్మా కొట్టారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బుర్ర రజిత అధ్యక్షతన నిర్వహించిన సభకు 23 శాఖలకు చెందిన అధికారులు హాజరుకావాల్సి ఉండగా, కేవలం 9 శాఖలకు చెందిన అధికారులు మాత్రమే హాజరయ్యారు. 23 గ్రామాలకు చెందిన స్పెషల్ అధికారులు హాజరు కావాల్సి ఉండగా వారు సైతం మండల సభలో కనిపించకపోవడం గమనార్హం. సభకు హాజరైన అధికారులు తమ శాఖల తరఫున చేపడుతున్న అభివృద్ధి పనులను వివరించారు. కేవలం గంట వ్యవధిలోనే మండల సభ ముగియడంతో ఎంపీటీసీ సభ్యులు విచారం వ్యక్తం చేస్తున్నారు. గ్రామాలలో నెలకొన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుక వెళ్లేందుకోసం సభకు వస్తే అధికారులు సమావేశానికి రాకుండా డుమ్మా కొట్టడంపై సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కలెక్టర్ స్పందించి మండల సర్వ సభ్యసమావేశానికి హాజరుకాని అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని సభ్యులు కోరుతున్నారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ రాజు మాట్లాడుతూ.. సమావేశానికి ఆయా శాఖల అధికారులు తమ శాఖల తరఫున చేపడుతున్న ప్రగతి నివేదికతో తప్పకుండా హాజరుకావాలని, సమావేశానికి రాని అధికారులపై శాఖపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. మండల సభ విషయమై అధికారులకు, ప్రజాప్రతినిధులకు వారం రోజుల ముందే సమాచారం అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ గై రుద్రమదేవి, డీటీ కిషోర్, ఎపీఓ నారగోని సునిత, ఎంపీటీసీ సభ్యులు జంగిలి శ్రీలత, పోశాల అనిత, గోపు స్వప్న, జాహీర్‌పాషా, కందారపు మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

అడ్వాలపల్లిలో కార్డెన్‌సెర్చ్



సీజ్ చేసిన బైకలను చూపిస్తున్న పోలీసులు

మల్హర్: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మండలంలోని అడ్వాలపల్లి గ్రామంలో కాటారం డీఎస్పీ రాం మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం రాత్రి కొయ్యూరు పోలీసులు కార్డెన్‌సెర్చ్ నిర్వహించారు. కార్డన్‌సెర్చ్‌లో భాగంగా ఎటువంటి పత్రాలు లేని 30 ద్విచక్ర వాహనాలు, రెండు టాటాఏసీ, రెండు ట్రాక్టర్లను పోలీసులు సీజ్ చేశారు. అలాగే 57 లీటర్ల గుడుంబా, 1600 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేసి, 11 బీర్లను స్వాధీనం చేసుకున్నారు. గుడుంబా తయారు చేస్తున్న నలుగురిపై కేసు నమోదు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో డీఎస్పీ మాట్లాడుతూ.. యువత గంజాయి వంటి మత్తు పదార్థాలకు అలవాటు పడి జీవితాన్ని నాశనం చేసుకోవద్దని సూచించారు. ఏమైన అసాంఘిక కార్యకపాలకు పాల్పడితే చటపరమైన చర్యలు తప్పని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాటారం సీఐ నాగార్జునరావు, మహదేవపూర్ సీఐ రాజేశ్వర్ రావు, కొయ్యూరు ఎస్సై నరేష్, కాటారం ఎస్సై అభినవ్, సిబ్బంది పాల్గొన్నారు.

హామీలను వెంటనే అమలు చేయాలి



ఎస్ఎస్ తాడ్వాయి: మాట్లాడుతున్న మల్లయ్య

ఎస్ఎస్‌తాడ్వాయి: కాంగ్రెస్ ప్రభుత్వం వంద రోజుల్లో ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని చెప్పిన హామీలను వెంటనే అమలు చేయాలని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దండుగుల మల్లయ్య డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిందన్నారు. రైతుల వ్యవసాయ పంటలకు నీళ్లందించే పరిస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం లేదన్నారు. మండల ఉపాధ్యక్షుడు చల్లా రజినికర్‌రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ అలేటి ఇంద్రాసేనారెడ్డి, నాయకులు సిద్దబోయిన వసంతరావు, దనూక నర్సింగారావు, చల్లూరి లక్ష్మణ్ పాల్గొన్నారు.

గోవిందరావుపేట: మండల కేంద్రంలో శనివారం బీఆర్ఎస్ నాయకులు మపార్టీ మండల ప్రధాన కార్యదర్శి లకావత్ నరసింహ నాయక్ ఆధ్వర్యంలో రైతు దీక్ష చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం పచ్చి అబద్దాలతో ప్రజలను మోసం చేసి గద్దెనెక్కిందని అన్నారు. ఇచ్చిన హమీలను తుంగలో తొక్కి రైతన్న నడ్డి విరిచిందని వాపోయారు. ఆరు గ్యారంటీల పేరుతో అసలుకే మోసం చేసిందని ఆర్టీసీ బస్సు తప్ప ఏ ఒక్కటి ఇంత వరకు అమలు చేయలేదన్నారు. ఈ కార్యక్రమంలో ఆకినపల్లి రమేష్, చుక్క గట్టయ్య, నాం పూర్ణ చందర్, అజ్మీర సురేష్, ఊట్ల మోహన్, నిమ్మగడ్డ స్వామి, మాలోత్ గాంధీ తదితరులు పాల్గొన్నారు.

బ్లాస్టింగ్ సమయాన్ని మార్చాలి



వినతిపత్రాన్ని అందజేస్తున్న నాయకులు

భూపాలపల్లి అర్బన్: ఏరియాలోని ఓసీ–2లో ఎండ తీవ్రత కారణంగా బ్లాస్టింగ్ సమయాన్ని మార్చాలని కోరుతూ ప్రాజెక్ట్ మేనేజర్‌కు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో శనివారం వినతిపత్రాన్ని అందజేశారు. ఎండ తీవ్రత కారణంగా ఔట్ సోర్సింగ్ కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పని స్థలాల్లో చలువ పందిళ్లు, మజ్జిగ, ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ పిట్ సెక్రటరీ కరిముల్లా, సహాయ కార్యదర్శి అల్లి చేరాలు, సేఫ్టీ కమిటీ సభ్యులు రవీందర్, ఔట్ సోర్సింగ్ కార్మికులు రాజేష్‌లు పాల్గొన్నారు.

ఆటో బోల్తా.. యువకుడి మృతి

మహదేవపూర్: ఆటో బోల్తా పడి యువకుడి మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలోని జాతీయ రాహదారిలోని అయ్యప్ప దేవలయం సమీపంలో శనివారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కాటారం నుంచి మహదేవపూర్‌కు ప్రయాణికులను తీసుకువస్తున్న ఆటో ప్రమాదవశాత్తు బోల్తా పడింది. కాగా ప్రమాదంలో సూరారం గ్రామానికి చెందిన నరేష్(21)కు తీవ్ర గాయాలు కావడంతో 108లో మహదేవపూర్ సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించి, అనంతరం జిల్లా కేంద్రంలోని ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో ఎంజీఎం వరంగల్‌కు తరలిస్తుండగా పరకాల దగ్గరలో మృతి చెందాడు. కాగా, నరేష్ తల్లిదండ్రులు ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరుకు కూలి పనులకు పోయారు. కోడుకు మృతి చెందిన విషయం తెలిసి రావడం అలస్యం కావడంతో కుటుంబ సభ్యులు ఎవరూ వచ్చి ఫిర్యాదు చేయ్యలేదని ఎస్సై చక్రపాణి తెలిపారు. కాగా, ఇదే ఘటనలో మరో ప్రయాణికుడు రాపెల్లికోట గ్రామానికి చెందిన ఆశయ్యకు స్వల్ప గాయాలయ్యాయి.

ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉత్తమ బోధన

నల్లబెల్లి : ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉత్తమ విద్యా బోధన లభిస్తుందని మండలంలోని నారక్కపేట గ్రామంలోని ప్రభుత్వ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు సుధాకర్‌రావు స్పష్టం చేశారు. ఆయన ఆధ్వర్యంలో పాఠశాల ఉపాధ్యాయులు గ్రామాల్లో తిరుగుతూ విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్చాలంటూ శనివారం ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి తల్లిదండ్రులతో మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో లభిస్తున్న కంప్యూటర్ విద్య, వేసవి శిక్షణ తరగతులు, మధ్యాహ్న భోజనం, దుస్తులు, పుస్తకాల పంపిణీ, తదితరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం సుధాకర్‌రావు మాట్లాడారు. ప్రభుత్వ, విద్యాశాఖ ఉన్నతాధికారుల ఆదేశాలు లేన్నప్పటికీ హెచ్‌ఎం, ఉపాధ్యాయులు సమిష్టిగా ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రచారం చేస్తుండడంపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి

● భర్త, కొడుకే హత్య చేసి ఉంటారని అనుమానం!



మహిళ మృత దేహాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

చిట్యాల: మండలంలోని జడలపేటలో మహిళ శనివారం అనుమానాస్పద స్థితిలో మృతి చెందినట్లు సీఐ మల్లేష్ తెలిపారు. పోలీసులు, బంధవులు తెలిపిన వివరాల ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన విజయలక్ష్మి(44) ఆరోగ్యం బాగా లేదని పరకాల మండలం సీతారాంపూర్‌లో ఉండే చెల్లి అనిత సాయంత్రం జడలపేటకు వచ్చింది. ఈక్రమంలో ఇంటిలోకి వెళ్లగా మంచంపై గాయాలై మృతి చెంది ఉన్న విజయలక్ష్మీని చూసి కేకలు వేసింది. దీంతో గమనించిన స్థానికులు చూసి పోలీసులకు సమాచారం ఇచ్చారు. డీఎస్పీ సంపత్‌రావు, సీఐ మల్లేష్ , క్లూస్ టీమ్ అధికారులు సంఘటన స్థలానికి చెరుకుని వివరాలు సేకరించారు. కాగా, భూతగాద విషయంలోనే తన అక్కను భర్త, పెద్ద కుమారుడు హత్యచేశారని మృతిరాలి చెల్లెలు అనిత పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు. ఆయన వెంట ఎస్సైలు శాఖాన్, సాంబమూర్తి ఉన్నారు. ఎనమిది ఎండ్ల క్రితం విజయలక్ష్మిని చంపేందుకు కుట్ర పన్నిన భర్త చిరంజీవి, తాడ్వాయి అడవిలో గొంతు కోసి పరరాయ్యాడు. మళ్లీ అతని చేతులోనే హత్యకు గురైనట్లు అనుమానాలు రావడంతో ఈ విషయం చర్చనీయాంశంగా మారింది. భర్త చిరంజీవితో భూతగాద విషయంలో తరచుగా గోడవలు జరిగేవని శనివారం కూడా ఇంట్లో గొడవ జరిగినట్లు తెలిసింది. కాగా చిరంజీవి అతని పెద్ద కుమారుడు గణేష్ కలిసి విజయలక్ష్మిని ఉరి వేసి హత్య చేసి ఉంటారని అనుమానం స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. కాగా మృతిరాలి భర్త, కుమారుడు పరారీలో ఉన్నట్లు తెలిసింది.

అదృశ్యమైన వృద్ధుడి మృతి

కాటారం: మతిస్థిమితం లేని వ్యక్తి ఇంటి నుంచి వెళ్లిపోయి మృతి చెందిన సంఘటన మండలంలోని బయ్యారంలో శనివారం చోటు చేసుకొంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన సురేశ్(61) కొంత కాలంగా మతిస్థిమితం లేకుండా ఉన్నారు. ఈ నెల 1న ఇంటి నుంచి బయటకు వెళ్లగా ఆచూకి తెలియకపోవడంతో ఈ నెల 4న పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కాగా, శనివారం ఉదయం గ్రామ శివారులోని పొలాల వైపు వెళ్లిన వారికి దుర్గంధం రావడంతో ఓ పొలంలో సురేశ్ మృతదేహాన్ని గుర్తించారు. కుటుంబ సభ్యులు, పోలీసులకు సమాచారం అందించడంతో సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు నమోదు చేసుకొని పోస్టుమార్టం నిర్వహించారు. ఇంటి నుంచి బయటకు వెళ్లిన సురేశ్ వడదెబ్బకు గురై మృతి చెందినట్లు అనుమానిస్తున్నారు. మృతుడి కూతురు సుజాత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అభినవ్ తెలిపారు.

చదువుతోనే పేదల జీవితాల్లో మార్పు



పుస్తకాలను అందజేస్తున్న నాగరాజు

ఏటూరునాగారం: చదువు ఒక్కటే పేదల జీవితాలను మార్చే ఆయుధమని గ్రంథాలయ ఫౌండర్, సాఫ్టవేర్ ఉద్యోగి సంగం నాగరాజు అన్నారు. శనివారం మండలంలోని మండలం కొండాయి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఏటూరునాగారం గ్రామానికి చెందిన సంగం నాగరాజు పాఠశాల విద్యార్థుల కోసం లైబ్రరీని ఏర్పాటు చేశారు. అందులో భాగంగానే బీరువా, వివిధ కథల పుస్తకాలు, జనరల్ నాలెడ్జి, ప్రముఖుల జీవిత చరిత్ర పుస్తకాలు, మ్యాపులు, చాట్స్‌ను అందజేశారు. చదువుల్లో ప్రతిభ కనపర్చిన పిల్లలకు ప్రశంసా పత్రాలు, మొమెంటోలు అందజేశారు. సంగం నాగరాజును పాఠశాల ఉపాధ్యాయుడు రవి బాలాజీ సన్మానించారు. ఈ సందర్భంగా సంగం నాగరాజు మాట్లాడుతూ.. తన జీవితంలో ఎన్నో కష్టాలు ఎదురైనా, చదువును నమ్ముకొని ముందుకు సాగాను అని, చదువే తనను ఈ రోజు ఉన్నత స్థానాలో నిలిపింది అన్నారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ వహీద్, షేక్ సాదిక్, దడిగేల మల్లికార్జున్, పర్వతాల కుమార్‌తో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

విద్యార్థినులకు పరుపుల పంపిణీ



పరుపు అందజేస్తున్న ఒమేష్

చిట్యాల: మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల విద్యార్థినులకు పాఠశాల స్పెషల్ ఆఫీసర్ పి.సుమలత ఆధ్వర్యంలో హెచ్ ఆర్.జనరల్ మేనేజర్ సరిత–ఒమేష్ వైతాటి శనివారం రూ.8 లక్షల విలువ గల పరుపులను పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. మారుమూల ప్రాంతంలో పేద విద్యార్థులకు సాయం చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. విద్యార్థులు చక్కగా చదువుకుని ఉన్నత శిఖారాలకు ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో జ్యోతి సందీప్‌రెడ్డి, నిర్మలాదేవి, నర్సింహారెడ్డి, కట్కూరి నరేందర్, బ్రిటానియా, శ్రీకాష్, గంగాదరి రాజు, రిటైర్ ఆర్మీ జవాన్ రాజ్‌కుమార్, పాఠశాల ఉపాధ్యాయులు రజిత, నిర్మల శైలజ, విజయలక్ష్మీ, శోభ, సుమలత, కల్యాణి , మీనా, కరుణశ్రీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రణదివె ఆశయాలను కొనసాగిద్దాం..



రణదివె చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న రాజేందర్

ములుగు రూరల్: కార్మిక ఉద్యమనేత, సీఐటీయూ వ్యవస్థాపక ఆలిండియా అధ్యక్షుడు బీటీ రణదివె ఆశయాలను కొనసాగించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాజేందర్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని సంఘం కార్యాలయంలో రణదీవె జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. శ్రామిక మహిళలను సంఘటితం చేయడం, సమాజంలో ఫ్యూడల్ భావజాలానికి వ్యతిరేకంగా పోరాడిన గొప్ప వ్యక్తి ఆయన అని అన్నారు. కార్మిక హక్కుల కోసం, కనీస వేతన అమలు చేయాలని పోరాటాలు చేసిన నాయకుడు అని కొనియాడారు. మతోన్మాద బీజేపీకి వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మహేష్, నీలాదేవి, రవీందర్, రాజు, సరిత, రజిని, స్వప్న, అనూష, వనిత తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలను అరికట్టాలి



మాట్లాడుతున్న సోషల్ వర్కర్ జ్యోతి

ఎస్ఎస్‌తాడ్వాయి: బాల్య వివాహాలను అరికట్టాలని జిల్లా పరిరక్షణ విభాగం సోషల్ వర్కర్ జ్యోతి అన్నారు. శనివారం మండలంలోని లవ్వాల అంగన్‌వాడీ కేంద్రంలో జిల్లా పరిరక్షణ విభాగం వారి ఆధ్వర్యంలో బాలల హక్కులు, బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతి మాట్లాడుతూ.. బాల్య వివాహాలు, లైంగిక వేధింపులపై వివరించారు. వేసవి సెలవుల్లో పిల్లలపై తల్లిదండ్రులు జాగ్రతలు తీసుకోవాలన్నారు. పిల్లలకు ఈతకు వెళ్లకుండా చూడాలన్నారు. పదోవతరగతి పూర్తయిన అనాథలకు దుర్గాభాయ్ దేష్ ముఖ్ మహిళ పాలిటిక్నిక్ కళాశాల హైదరాబాద్ నందు ఎంట్రెన్స్ పరీక్ష రాయకుండా చదువుకునే అవకాశం ఉందని అర్హులైన విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ మంజుల, ఆశ వర్కర్, గ్రామస్తులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్‌కు తరలిన నాయకులు



ములుగు: పోస్టర్ ఆవిష్కరిస్తున్న అశోక్



ఏటూరునాగారం: సభకు తరలిన నాయకులు

ములుగు: కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తుక్కుగూడలో నిర్వహిస్తున్న జన జాతర సభకు జిల్లా కాంగ్రెస్ శ్రేణులు అధిక సంఖ్యలో బయలుదేరారు. ఈ మేరకు శనివారం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ ఆధ్వర్యంలో సభ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారమే లక్ష్యంగా కార్యకర్తలు, నాయకులు సైనికుల్లా పని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గొల్లపల్లి రాజేందర్, రవిచందర్, ఇమ్మడి రాజుయాదవ్, చింతనిప్పుల భిక్షపతి, చాంద్‌పాషా, ఒజ్జల కుమార్, ఓంప్రకాష్, వంగ రవి, కొనుపుల కుమార్, కల్యాణ్, కుమార్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఏటూరునాగారం: హైదరాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన భారీ బహిరంగ సభకు మండలంలోని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున శనివారం తరలివెళ్లారు. జిల్లా, మండల, గ్రామ కాంగ్రెస్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు తదితరులు ఉన్నారు.